ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 345 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 23 మార్చి 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర



**ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు**
**సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి**
**ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి**
**చెన్నై సమావేశంలో సీఎం రేవంత్ విమర్శలు**

**చెన్నై, మార్చి 22 (ప్రభాత ఉదయం):** డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ..మిగతా 2లో



## తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

**ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం**
**ఏపీలో కూటమి వల్లనే బాబు విజయం**
**కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్**

**గజ్వేల్, మార్చి 22 (ప్రభాత ఉదయం):** రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి-కై-నా పోరాడేది బీఆర్ఎస్ ..మిగతా 2లో

## సీట్లు తగ్గితే మన వాయిస్ తగ్గుతుంది

**మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం**
**సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం**
**డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సీఎం స్టాలిన్**



**చెన్నై, మార్చి 22 (ప్రభాత ఉదయం):** జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుందని తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆరోపించారు. సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని అన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు ..మిగతా 2లో

## మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు



**డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం**
**కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : మాజీ మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్, మార్చి 22 (ప్రభాత ఉదయం):** కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల ..మిగతా 2లో

**హిందీరచయిత వినోద్ కుమార్ శుక్లాకు**

## జ్ఞానపీఠ్

**తొలిసారి ఛత్తీస్‌ఘడ్ రచయితకు అవార్డు**



**న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రభాత ఉదయం):** ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. 88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, ..మిగతా 2లో

## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

**నిధులకు కొరత లేదన్న డిప్యూటీ సీఎం**
**రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం**

**హైదరాబాద్, మార్చి 22 (ప్రభాత ఉదయం):** దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు ..మిగతా 2లో






**మేకిన్ ఇండియాతో**

## ఊదరగొట్టిన మోడీ

**తయారీ రంగం పూర్తిగా నిర్వీర్యం**
**ఎక్స్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు**

**న్యూఢిల్లీ, మార్చి 22 (ప్రభాత ఉదయం):** మేక్ ఇన్ ఇండియా పథకం కేవలం పబ్లిసిటీ కోసమేనని మోడీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. భారత్‌ని ప్రపంచ తయారీ కేంద్రంగా మారుస్తామన్న హామీ బిజెపి ఇప్పటికీ నెరవేర్చలేదని ..మిగతా 2లో





## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ కౌన్సిలర్, మాజీ కో అప్షన్ సభ్యులు, కరాటే మాస్టారు, BRS నేతలు

కొత్తకోట,మార్చి22(ప్రభాత ఉదయం) మున్సిపాలిటీ కేంద్రంలోని మక్కా మసీదులో మున్సిపల్ మాజీ కో అప్షన్ సభ్యులు తహేసీన్ వహీద్ అలీ ఉపవాస దీక్షపరులైన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయగా..15వ వార్డు మాజీ కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్,మాజీ కో అప్షన్ సభ్యులు వసీమ్ ఖాన్, BRS పార్టీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ సాజిద్ అలీ,షబ్బీర్ మౌలానా, కరాటే మాస్టారు అబ్దుల్ నబీ,సాదిక్, QR ఫంక్షన్ హాల్ షబ్బీర్ అహెమద్,అబ్దుల్ వహాబ్ ప్లంబర్ బాసిత్ ప్లంబర్ షకీల్ తదితరులు పాల్గొని మున్సిపల్ మాజీ కో అప్షన్ సభ్యులు వహీద్ అలీ కి..వారి కుటుంబ సభ్యులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన శుభ సందర్భంలో అభినందించారు.

## మందబలంతో ప్రజాస్వామ్యాన్ని నడపలేరు

మొదటి పేజీ తరువాయి...

సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తిని చ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు, కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాలతో దక్షిణాది రాష్ట్రాలకు అనేక నష్టాలు కలుగుతాయని స్పష్టంచేశారు. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నా మని, ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. దేశానికి 36 శాతం జీడీపీలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. డీలిమిటేషన్ కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడమే కాదు.. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. మొదటి నుంచి దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతుందన్నారు. ఎన్డీఏ పాలనలో దక్షిణాది రాష్ట్రాలపై వివక్ష మరింత పెరిగిందన్నారు. వివక్షను కొనసాగించేందుకు డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకొస్తుందన్నారు. బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులను ఉత్తరాదికే పరిమితం చేయడం ఒక ఉదాహరణ అని.. జనాభా దామాషా ప్రకారం డీలిమిటేషన్ జరిగితేనే దేశ సమాఖ్య స్ఫూర్తికే విఘాతం కలుగుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

మొదటి పేజీ తరువాయి...

మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

## హిందీ రచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

మొదటి పేజీ తరువాయి...

వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నునంచి ఈ అవార్డు అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మక, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అత్యుత్తమ కృషికి ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నాము' అని కమిటీ- ఓ ప్రకటనలో తెలిపింది. విలక్షణమైన భాషా నిర్మాణం, భావోద్వేగ రచనలకు పేరుగాంచిన శుక్లా 1999లో తన 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థి' పుస్తకానికి సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. 1961లో స్థాపించబడిన జ్ఞానపీఠ్ అవార్డును మొదట మలయాళ కవి జి. శంకర కురుప్‌కు 1965లో 'ఓడక్కుళల్' అనే కవితా సంకలనం కోసం ఇచ్చారు.

## రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

మొదటి పేజీ తరువాయి...

అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ- సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ-, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ- వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు- చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ.6.06 పొందుతోంది. యూపీకి రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర లభిస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. ఆర్థికంగా,రాజకీయంగా రాణిస్తున్న రాష్ట్రాలకు రాజకీయ పరిమితులు విఘాతం సృష్టిస్తాయి. డీలిమిటేషన్.. రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానత్వం తీసుకువస్తుంది. పారదర్శకంగా లేని ఈ విధానంపై భాజపాను కట్టడి చేయాల్సి ఉందని హెచ్చరించారు లోక్‌సభ సీట్లు పెంచవద్దు.. రాష్ట్రాల్లో అంతర్గత డీలిమిటేషన్ చేపట్టాలి. 1976లో లోక్‌సభ సీట్లు పెంచకుండానే డీలిమిటేషన్ చేపట్టారు. ప్రధాని మోదీ కూడా లోక్‌సభ సీట్లు పెంచకుండా దీనిని చేపట్టాలని రేవంత్ కోరారు. కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దీనివల్ల కలిగే విపరిణామాలను చర్చించాల్సి ఉందన్నారు. న్యాయబద్ధం కానీ డీలిమిటేషన్ పై మనం బీజేపీని అడ్డుకోవాలి.. ఇది రాజకీయ అసమానతలకు దారి తీస్తుంది.. వాజ్ పేయి కూడా లోక్ సభ సీట్లు- పెంచకుండానే డీలిమిటేషన్ చేశారు.. నరేంద్ర మోడీ కూడా అదే పని చేయాలి.. లోక్ సభ సీట్లు పెంచకూడదు.. జనాభా ప్రతిపదికన నియోజకవర్గ పునర్విభజన దక్షిణాది అంగీకరించదు.. దక్షిణాదిలో కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేశామని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుటుంబ నియంత్రణ అమలు కాలేదు.. ఆర్థిక అభివృద్ధి, జీడీపీ, ఉద్యోగ కల్పనలో దక్షిణాది ముందుంది.. దేశానికి దక్షిణాది ఇచ్చేది ఎక్కువ.. మనకు తిరిగి వచ్చేది తక్కువ..డీలిమిటేషన్ రాజకీయంగా దక్షిణాదిని పరిమితం చేస్తుంది.. బాగా పని చేసిన మనకు శిక్ష వేస్తారా అని సీఎం రేవంత్ కేంద్రాన్ని ప్రశ్నించారు.

# హక్కుల కోసం బహుజనులు ఉద్యమించాలి

### కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత



**సిద్దిపేట, మార్చి 22 (ప్రభాత ఉదయం):** బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లలు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు. చట్టాలను కేంద్రం నుంచి ఆమోదించుకొని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఆమోదించిన చట్టాలను ఎవరైనా కోర్టుల్లో సవాలు చేస్తే ప్రభుత్వం గట్టిగా కొట్లాడాలి అని కవిత పేర్కొన్నారు. దేశంలో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు కల్పిస్తున్న రాష్ట్రాలు తెలంగాణతో సహా దాదాపు 10 ఉన్నాయన్నారు. ఈడబ్ల్యూస్ రిజర్వేషన్లు అమలైన తర్వాత తెలంగాణలో 54 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలిగిపోయిన నేపథ్యంలో కోర్టుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గట్టిగా వాదించాలని కోరారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే బీసీలకు అన్యాయం జరుగుతుందని తొలి నుంచి వాదిస్తున్నాం అని కవిత తెలిపారు. అసెంబ్లీ అవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. సమాజం పరిణితి చెందుతున్నా కొద్ది విస్మరించిన వర్గాలు ఒక్క చోటుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లులు అంటే.. ఆ ఒక్క వర్గం లొల్లి కాదు ఇది అందరి లొల్లి అని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొమురవెల్లి మలన్నకు ప్రభుత్వం తరపున కేసీఆర్ 130 ఎకరాల మాన్యం భూమిని అందించాలన్నారు. కేసీఆర్ హయాంలో కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కొమురవెల్లి అభివృద్ధి కోసం బీఆర్ఎస్ హయాంలో చేసిన ఖర్చు రూ 50 కోట్లు.. తెలంగాణ రాష్ట్రానికి వరప్రదాయని అయిన ఒక రిజర్వాయర్‌కు మలన్న సాగర్ అని పేరు పెట్టుకోవడం జరిగింది అని కవిత గుర్తు చేశారు.

## మేకిన్ ఇండియాతో ఊదరగొట్టిన మోడీ

మొదటి పేజీ తరువాయి...

ఆయన ఆరోపించారు. '2014లో భారత్‌ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తయారుచేస్తానని 10 హామీలిచ్చింది. వాటిల్లో బిజెపి ఏవీ నెరవేర్చలేదు. బిజెపి మేక్ ఇన్ ఇండియా అనే స్కీమ్‌ని డెలివరీ కంటే ప్రచారానికే ప్రాధాన్యతనిస్తుందనడానికి ఒక క్లాసిక్ ఉదాహరణ' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మోడీ హయాంలోనే భారత్ తయారీ రంగంలో ఉపాధి, తయారీ వాటా మరింత దిగజారిందని ఖర్గే విమర్శించారు. పిఎస్‌యులు అమ్ముడవుతున్నాయి. ఎంఎస్‌ఎంఇలు ఇబ్బందులెదుర్కొంటున్నాయి. అధికార యంత్రాంగంలో అడ్డంకులు నిత్యకృత్యంగా మారాయి. భారతీయ ఎంటర్‌ప్రెన్యూర్స్ విదేశాలకు వెళ్లి అక్కడ కంపెనీలు ఏర్పాటు- చేస్తున్నారు. దీంతో ఎగుమతులు పతనమవుతున్నాయి అని ఖర్గే ఆరోపించారు. గుర్తించిన 14 ప్రభుత్వ రంగాల్ని ప్రయివేటీకరణ చేసిన తర్వాత 12 రంగాలు ముందుకు సాగడంలో విఫలమైన తర్వాత కూడా.. 1.97 లక్షల కోట్ల విలువైన పిఎల్‌ఐ (పోస్టల్ లైఫ్ ఇన్సురెన్స్)ని ప్రయివేటీ-కరణకే ప్రభుత్వం మొగ్గుచూపుతుందా? దీనికి సంబంధించి ఫేజ్ 1 ముగించిందా? గత 50 ఏళ్లలో లేనంతగా భారత్ ఎగుమతుల వాటా ఇప్పుడెందుకు కనిష్టస్థాయికి పడిపోయింది? అని ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. యుపిఎ హయాంలో చరిత్రలో గుర్తుండిపోయే విధంగా భారత్ వేగంగా అభివృద్ధి చెందిదనేది వాస్తవం. నిజమైన ఆత్మనిర్భర్ భారత్ కాంగ్రెస్ హయాంలోనే ఉందని మోడీ గ్రహించొచ్చు అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు మీడియా నివేదికలను కూడా పోస్టుకు జత చేశారు.

## హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు

### వరివేస్తే ఉరే అని కెసిఆర్ అనలేదా

### పాడికౌశిక్ రెడ్డికి ఘాటు సమాధానం ఇచ్చిన సీతక్క



**హైదరాబాద్, మార్చి 22 (ప్రభాత ఉదయం):** అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క అన్నారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తమ ఇంటికి రావాలని మంత్రి సీతక్క ఆహ్వానం పలికారు. ప్రభుత్వం వసతి కల్పించిన క్వార్టర్స్‌లోనే తాను నివసిస్తున్నానని స్పష్టం చేశారు. వైఎస్ భవనంలో ఉండటం తాను అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అది వైఎస్ హయాంలో నిర్మించిన భవనమేనని చెప్పారు. ఆ భవనంలోనే తాను ఉంటు-న్నానని అన్నారు. బీఆర్ఎస్ నేతల్లాగా ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన కోటల్లో తాను నివసించడం లేదని తేల్చిచెప్పారు. తమ ఇంటికి వస్తే అన్ని విషయాలు తెలుస్తాయని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అందరిని భోజనానికి ఆహ్వానిస్తున్నానని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ఆహ్వానించలేదని చెప్పారు. నాది నిరాడంబర జీవితమని ఉద్ఘాటించారు. తన కుమారుడు కూడా హన్మకొండలోనే ఉంటారని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



## సీట్లు తగ్గితే మన వాయిస్ తగ్గుతుంది

మొదటి పేజీ తరువాయి...

అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం శనివారం ప్రారంభమైంది. ఇందులో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడారు. డీలిమిటేషన్‌పై ఈ అఖిలపక్ష భేటీ చరిత్రాత్మకంగా నిలిచిపోతుందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరగకూడదు. దీన్ని మనమంతా వ్యతిరేకించాలని సూచించారు. పార్లమెంట్‌లో మన ప్రాతినిధ్యం పడిపోతే.. అభిప్రాయాలను వ్యక్తీకరించే బలం తగ్గుతుందని గుర్తించాలని అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే నిధుల కోసం మనం పోరాటం చేయాల్సి వస్తుంది. మన సమ్మతితో సంబంధం లేకుండానే చట్టాలు రూపొందుతాయి. ఆ నిర్ణయాలు మన ప్రజలపై ప్రభావం చూపుతాయి. విద్యార్థులు అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది. రైతులకు మద్దతు కొరవడుతుంది. మన సంప్రదాయాలు, వృద్ధి ప్రమాదంలో పడతాయి. సామాజిక న్యాయం దెబ్బతింటుంది. ఈ పరిణామాలన్నింటితో మన సొంత దేశంలోనే మనం రాజకీయ అధికారాన్ని కోల్పోయిన పౌరులుగా మిగిలిపోతామని స్టాలిన్ వ్యాఖ్యానించారు. తమ నిరసన పునర్విభజనకు వ్యతిరేకంగా కాదని స్టాలిన్ ఈ సందర్భంగా వెల్లడించారు. న్యాయబద్ధంగా, పారదర్శంగా డీలిమిటేషన్ చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ.. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు కొన్ని దశాబ్దాలుగా పలు దక్షిణాది రాష్ట్రాలు కీలక చర్యలు చేపడుతున్నాయని అన్నారు. ఇందుకోసం అనేక విధానాలు కూడా తీసుకొచ్చాం. కానీ, కొన్ని రాష్ట్రాల్లో మాత్రం జనాభా వృద్ధి విపరీతంగా ఉంది. జనాభా నియంత్రణపై మన చర్యలకు ఎలాంటి రివార్డ్ లభించ లేదు సరికదా.. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కోల్పోయే ప్రమాదంలో పడ్డామని అన్నారు. ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన నేతలంతా హాజరయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, బిఆర్ఎస్ తరపున కేటీఆర్, మాజీ ఎంపీ వినోద్, రాజ్యసభ ఎంపీలు పాల్గొన్నారు. ఇక కేరళ నుంచి ముఖ్యమంత్రి విజయన్, పంజాబ్ నుంచి ముఖ్యమంత్రి భగవంత్ మాన్, కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ హాజరయ్యారు. ఏపీ నుంచి పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి డుమ్మా కొట్టారు. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా గైర్హాజరయ్యారు.

# నీటి పొదుపుతోనే భవిష్యత్తు!





**జలమండలి ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దిన వేడుకలు..**
**వెంగళ్రావ్ నగర్ దుర్గాబాయ్ దేశ్ముఖ్ బాలికల పాలి టెక్నిక్ కాలేజీలో కార్యక్రమం..**
**జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించిన ఎండీ అశోక్ రెడ్డి**
**ప్రతి వాననీటి బొట్టును ఒడిసిపట్టి,భవిష్యత్తు తరాలకు అందించాలని సందేశం**
**అవసరాలకు మించి జలవనరులను వినియోగించడం వల్లే దుస్థితి అన్న ఎండీ**
**నీటిని పొదుపుగా వాడుకుంటే భవిష్యత్తు బాగుంటుందని వ్యాఖ్య..**

రాజేంద్రనగర్,మార్చి 22(ప్రభాత ఉదయం) ప్రపంచంలో జీవకోటికి ఆక్సిజన్ తర్వాత అంతటి విలువైంది నీరు మాత్రమేనని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అన్నారు.ఆక్సిజన్ లేకపోతే ఒక నిమిషం కంటే ఎక్కువ సేపు బతకలేమని,అదే నీరు లేకపోతే ఒకట్రెండు రోజుల కంటే ఎక్కువ రోజులు బతకడం కష్టమని అన్నారు.నీరు అనేది విలాసవంతమైనది (లగ్జరీ) కాదని..అది అత్యవసరమైనది(నెస్సెసిటీ) అని చెప్పారు.అందుకు ఇంతటి ప్రాముఖ్యమైన నీటిని వృథా చేయకూడదని వివరించారు. జలమండలి ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం ఘనంగా నిర్వహించారు.వెంగళ్ రావునగర్ లోని దుర్గాబాయ్ దేశ్ ముఖ్ బాలికల పాలిటెక్నిక్ కళాశాల వేదికగా జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ...కోటీ 30 లక్షలు కలిగిన హైదరాబాద్ కు రోజూ తాగునీరు సరఫరా చేయడం పెద్ద సవాలుతో కూడుకున్న పని అన్నారు.పెద్ద పంపులు,భారీ పైపుల ద్వారా నగర పౌరులకు జలమండలి నీటి సరఫరా చేస్తోందని తెలిపారు.హైదరాబాద్ నగరంలో తగినంత స్థాయిలో భూగర్భ జలాలు లేకపోవడం వల్లే,150 కిలో మీటర్ల నుంచి తాగునీరు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.ఇక్కడ భూగర్భ జలాలు సరిపడా ఉంటే అంత శ్రమ పడే అవసరం లేదని చెప్పారు.నగరంలో తాగునీటికి ఇంత డిమాండ్ ఏర్పడడానికి కారణం..అవసరానికి మించి నీటిని వినియోగించడమే అన్నారు.13 లక్షల కనెక్షన్లలో కేవలం 42 వేల గృహాలే ట్యాంకర్ బుక్ చేసుకుంటున్నారని తెలిపారు.అందులో 500 మంది..75 రోజుల్లో 31 వేల ట్యాంకర్లు బుక్ చేసినట్లు చెప్పారు.22 వేల మంది 90 శాతం ట్యాంకర్లను అంటే..2.84 లక్షల ట్యాంకర్లను బుక్ చేస్తున్నారన్నారు.దీంతో వారి గృహాల్లో సర్వే చేస్తే,ఇంకుడు గుంతలు లేనట్లు గుర్తించామన్నారు.అదే వారి ప్రాంగణాల్లో ఇంకుడు గుంతలు ఉంటే ఈ దుస్థితి రాకపోయేదన్నారు. వారందరికీ ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా నోటీసులు జారీ చేశామని చెప్పారు.భూగోళంలోని నాలుగు వంతుల్లో మూడు వంతులు తాగడానికి పనికి రాదని,మిగిలిన ఒక వంతు మాత్రమే ప్రపంచ జనాభా తాగునీటికి వాడుకోవాలి అంటే..దాని విలువ ఎంతో అర్థం చేసుకోవాలన్నారు.నీటిని పొదుపుగా వాడుకుంటేనే..భవిష్యత్తు బాగుంటుందని చెప్పారు.తాగునీటి ప్రాముఖ్యాన్ని గుర్తించి వాన నీటిని ఒడిసి పట్టి సహజ వనరుల్ని భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

**10 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు..**

జల సంరక్షణ,నీటి పొదుపు అంశాలపై నేటి నుంచి 10 రోజుల పాటు జలమండలి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనుంది.ఇందుకు సంబంధించిన ప్రచారరథాన్ని ఎండీ అశోక్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.బోర్డు పరిధిలోని అన్ని డివిజన్లలో ఈ అవగాహన కార్యక్రమాల్ని నిర్వహించనున్నారు. ఈ రోజే ఆయా డివిజన్లలో అవగాహన కార్యక్రమాల్ని ప్రారంభించారు.తర్వాత నీటి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాల్లో విజయం సాధించిన విజేతలకు ఎండీ బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఈఎన్సీ,డైరెక్టర్ ఆపరేషన్స్-2 వీఎల్ ప్రవీణ్ కుమార్,ఆపరేషన్స్-1 డైరెక్టర్ అమరేందర్ రెడ్డి,సీజీఎం ప్రభు,జీఎం హరిశంకర్,ఇంకుడు గుంతల నిర్మాణ ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ,గాంధీగ్యాన్ ప్రతిష్ఠాన్ (ఎన్జీవో) ఛైర్మన్ రాజేందర్ రెడ్డి,వైస్ ఛైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి,పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ నాగరాజు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి రూరల్ జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తా


పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను సన్మానిస్తున్న మైలార్ దేవుపల్లి డివిజన్ బీజేపీ నాయకులు..


రాజ్ భూపాల్ గౌడ్‌ను సన్మానిస్తున్న తోకల శ్రీనివాస్ రెడ్డి..


పంతంగి రాజ్ భూపాల్ గౌడ్‌ను సన్మానించిన కె. ఉమా మహేశ్వరి డ్డి

**పంతంగి రాజభూపాల్ గౌడ్**

బుద్వేల్, మార్చి22(ప్రభాత ఉదయం): రంగారెడ్డి రూరల్ జిల్లాలో బీజేపీ ని బలోపేతం చేసి రానున్న ఎన్నికలలో అన్ని నియోజకవర్గాలలో పార్టీని విజయపథాన నడిపించడానికి అందరు నాయకులతో కలసి పనిచేస్తానని బీజేపీ రంగారెడ్డి రూరల్ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడుగా నియమితులైన పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను శనివారం రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జిలు తోకల శ్రీనివాస్ రెడ్డి, అందెల శ్రీరాములు యాదవ్, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాళ్లు కొమ్మిరెడ్డి ఉమా మహేశ్వరీరెడ్డి, మైలార్ దేవుపల్లి డివిజన్ బీజేపీ నాయకులు కలసి సన్మానించారు. ఈ సందర్భంగా పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ, రంగారెడ్డి రూరల్ జిల్లా పట్ల తనకు పూర్తి అవగాహన ఉం దని, జిల్లాలో ఉన్న నాయకులందరు తనకు తెలుసని, వారి అండదండలతో ముందుకు వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేస్తానన్నారు. నిరంతరం కార్యకర్తలకు అందుబాటులో ఉండి పనిచేస్తానన్నారు. కార్యక్రమంలో మైలార్ దేవుపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆడికె జనార్ధన్, సీనియర్ నాయకులు రావుల భాస్కర్, నవారు మురళీధర్ రెడ్డి , మన్మోహన్ రెడ్డి , పి. శంకర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, మహిళా నాయకురాళ్లు దీపా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## భారీగా విదేశీ మద్యం పట్టివేత

హైదరాబాద్, మార్చి22 (ప్రభాత ఉదయం) హైదరాబాద్‌లో భారీగా విదేశీ మద్యం పట్టుబడింది. బషీర్‌బాగ్ కేఫ్ బాహర్ రెస్టారెంట్ సమీపంలోని.. టాటా వాటర్ ఏజెన్సీ గోదాంలో 233 ఫారిన్ లిక్కర్ బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. వీటి విలువ 22 లక్షలు ఉంటుందన్నారు. ప్రధాన నిందితుడు హరీష్ కుమార్ ఈర్వాణీతో పాటు.. విలియమ్స్ జోసెఫ్‌లను అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన మరో ముగ్గురు వ్యాపారులపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఢిల్లీకి చెందిన మద్యం వ్యాపారులు దీపక్, ధర్మబట్టి, సునీల్‌పై కూడా కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.

## రాజేంద్రనగర్‌లో ప్రశాంతంగ పది పరీక్షలు

బుద్వేల్, మార్చి22 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని 22 పరీక్షా కేంద్రాలలో శనివారం 4,985 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాశారు. మొత్తం 5.004 మంది. విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 19 మంది విద్యార్థులు గైరాహజరు అయ్యినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.

## వాటర్ షెడ్ ప్రాజెక్టులపై రాజేంద్రనగర్‌లో సదస్సు


వాటర్ షెడ్‌పై నిర్వహించిన జాతీయ వర్క్ షాప్ లో పాల్గొన్న మర్రి శశిధర్ రెడ్డి, డాక్టర్ ఎం బలరాం, ప్రొఫెసర్ కె పురుషోత్తం రెడ్డిలు

బుద్వేల్, మార్చి22 (ప్రభాత ఉదయం): రానున్న రోజుల్లో నీటి భద్రతకు వాటర్ షెడ్ విధాన సక్రమ నిర్వాహణే పరిష్కారమని నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ (ఎన్డీఎంఏ) మాజీ వైస్ చైర్మన్, డాక్టర్ ఎం.చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్టు కార్యదర్శి మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎం.చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్టు సంయుక్తంగా రాజేంద్రనగర్ లోని విస్తరణ విద్యా సంస్థ (ఈఈఐ) లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ సదస్సును శనివారం ప్రారంభించి ప్రసంగించారు. జల నిపుణులు స్వర్గీయ టి.హనుమంతరావు ప్రవేశపెట్టిన చతుర్విధ జల ప్రక్రియ అత్యుత్తమైనదని ఆయన అన్నారు. ఈ ప్రక్రియ ని 2001 సంవత్సరంలో జహీరాబాద్ సమీపంలోని గొట్టిగారిపల్లి లో విజయవంతంగా అమలు చేసారన్నారు. ఎకరానికి రూ.5వేలు ఖర్చు పెట్టి మూడు పంటలకు నీరు అందించగలిగారన్నారు. ఈ ప్రక్రియ ఆ ప్రాం తాలలో ఇప్పటికి విజయవంతంగా నడుస్తున్నదన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎం.బలరాం మాట్లాడుతూ, వాటర్ షెడ్ కార్యక్రమం అమలులో క్షేత్రస్థాయి సవాళ్లు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఈ ప్రక్రియలో రైతులను పూర్తిగా భాగస్వాములను చేసి వారికి నిరంతరం సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. వర్సిటీ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డీన్ కేవీ రమణారావు మాట్లాడుతూ, నీటి సమర్థ వినియోగంలో వాటర్ షెడ్ల ది కీలకపాత్ర అన్నారు. ఈ పథకం వల్ల సహజ వనరుల పరిరక్షణ సాధ్యమౌతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ కె.పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ, నీటి సవాళ్లను ఎదుర్కోవడానికి సమిష్టి పరిష్కారాలు కనుగొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ సెంటర్ ఫర్ నేచురల్ రీసోర్స్ అండ్ ఎన్విరాన్మెంట్ సంచాలకులు డాక్టర్ కె.పి వాణి, వివిధ రాష్ట్రాలు, సంస్థల నుంచి వచ్చిన ప్రతినిదులు. గొటిగారిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్‌కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

**సోషల్ మీడియా వేదికగా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్‌లను ప్రమోట్ చేసే (ప్రోత్సాహించే) వారి సమాచారం అందించాలి.**
**బెట్టింగ్‌లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది**
**మోసపూరిత ప్రకటనలు, నమ్మి సందేశాలు ఇతర వివరాలు పంపవద్దు**
**ఆన్లైన్లో డబ్బులు ఎక్కువ ఇస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో కూడా నమ్మవద్దు**
**జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు**

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి22(ప్రభాత ఉదయం)యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు హెచ్చరించారు. జిల్లా లో యువత ఆన్లైన్ బెట్టింగ్ కు వెళ్లకుండా ఉండాలనీ, అందుకు యువత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఋ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది, ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు, యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు, ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని , అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారు, బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుంది, యాప్ నిర్వాహకుల నుండి బెదిరింపులు వస్తాయని అన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్ కి బానిసలుగా మరి అప్పులపాలై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నరని , ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లున్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగుతోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్‌లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని, ఆన్‌లైన్ బెట్టింగ్ , ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



## డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ జలదినోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి22(ప్రభాత ఉదయం) ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల నందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.మీనాక్షి అధ్యక్షతన కళాశాల ఐక్యూఏసి ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ నీరు ప్రతిజీవికి జీవనాధారమని విద్యార్థినులు నీటి వినియోగం పట్ల అవగాహన ఏర్పరచుకోవాలని, కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసిన విధానాన్ని తెలిపి ఇంకుడు గుంతల వల్ల భూగర్భజలం పెరుగుతుందని అలాగే ప్రతి విద్యార్థి తను ఇంటి దగ్గర ఇంకుడుగుంతల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలలో దీని పట్ల అవగాహన కల్పించాలని, నీటి వృధాను తగ్గించుకోవాలని అలాగే సహజ వనరులను పరిమితంగా వాడుకోవాలని తెలియజేసారు. నీటిని పొదుపుగా వాడి భవిష్యత్ తరాలకు మార్గదర్శంగా ఉండాలని, చెట్లను ఎక్కువగా పెంచితే వర్షాలు బాగా కురుస్తాయని అన్నారు. విద్యార్థినులందరు కళాశాలలో నీటి వృధాను తగ్గించి ప్రకృతి సమతుల్యతను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీప్రసాద్ , ఐక్యూఏసి కో ఆర్డినేటర్ దేవుజా, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవిత దేవి**

కేటిదొడ్డి, మార్చి22(ప్రభాత ఉదయం) విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవిత దేవి సూచించారు. శనివారం కేటిదొడ్డి మండలం పాతపాలెం జెడ్పీహెచ్ఎస్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని వార్షిక పరీక్షలలో ప్రైవేటుకు దీటుగా ఫలితాలు రాబట్టాలన్నారు. విద్యార్థులకు పదో తరగతి అనేది ఎంతో కీలకమైనదని.. ఎక్కడికి వెళ్లినా మొదట ఎస్ఎస్ సి మెమోనే చూస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా వినడం చదవడం రాయడం చేస్తారో వారే మంచి మార్కులు సాధిస్తారన్నారు. క్రమశిక్షణతో బాగా చదివి కన్నవారు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు బాల కార్మికుల చట్టాలు, బాల్యవివాహాలు చైల్డ్ అబ్యూస్ వంటి చట్టాల గురించి వివరించారు. చట్టాల గురించి కచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటేశ్వర్, ఉపాధ్యాయుల సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజా పాలన అని చెప్పి పోలీసులతో నిర్బంధ పాలన చేయడం సిగ్గుచేటు

**పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని ప్రభుత్వంను కొనసాగించలేరు..**

**బి.ఆర్.ఎస్.వి మాజీ రాష్ట్ర కార్యదర్శి మోనేష్ మరోజు**

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి22(ప్రభాత ఉదయం) భారత్ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉందని ముందస్తుగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి మోనేష్ మరోజును ముందస్తుగా అరెస్టు చేసి నిర్బంధించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి మోనేష్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలలో ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి , జాబ్ క్యాలెండర్ , రెండు లక్షల ఉద్యోగాలు మరియు మహిళా విద్యార్థినిలకు స్కూటీలు మరి ముఖ్యంగా అనగారిన విద్యార్థులు చదువుకునే ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్, గురించి బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం బడ్జెట్లో ప్రస్తావన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు అదేవిధంగా విద్యార్థుల హక్కుల కోసం ప్రశ్నిస్తే అరెస్టు చేస్తారని మండిపడ్డారు.



## పాగుంట వెంకన్నను దర్శించుకున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

గద్వాల జిల్లా ప్రతినిధి,మార్చి22(ప్రభాత ఉదయం)కేటిదొడ్డి మండలంలోని వెంకటాపురంలో వెలసిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవిత దేవి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆమె వెంట కోర్టు సిబ్బంది, ఆలయ అర్చకులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కోదండరాం

## ముస్లింలకు రంజాన్ పంపిణీ చేసిన ఎమ్మెల్సీ కోదండరాం

హైదరాబాద్, మార్చి 22(ప్రభాత ఉదయం) అల్ హజ్ సయ్యద్ మదార్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో టీజేఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మేకపోతుల నర్సయ్య అధ్వర్యంలో శనివారం టీజేఎస్ పార్టీ రాష్ట్ర కార్యక్రమంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా వందలాది పేద ముస్లిం కుటుంబాలకు రమజాన్ రేషన్ కిట్లను పంపిణీ చేశారు. టీజేఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాదు జిల్లా అధ్యక్షులు ఏమ్. నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టీజేఎస్ పార్టీ అధ్యక్షులు , ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం , సయ్యద్ మదార్ సాహెబ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ ఇమామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్ కుమార్, బైరి రమేష్, గోపగాని శంకర్ రావు, టీజేఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సలీమ్ పాష, టీజేఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్, టీజేఎస్ బీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జస్వంత్ కుమార్, టీజేఎస్ ఏస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ సత్యనారాయణ, టీజేఎస్ పార్టీ హైదరాబాదు జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టల రాంచందర్, టీజేఎస్ పార్టీ నాయకులు ఇస్మాయిల్, రమేష్ తదితరులు హాజరయ్యారు.

## సైకో వీరంగం.. రోడ్డుపై వెళ్లేవారిపై దాడి

హైదరాబాద్,మార్చి 22(ప్రభాత ఉదయం) రోడ్డుమీదపోయే వారిపై ఇష్టమొచ్చిన విధంగా ఓ సైకో దాడి చేసిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఐటీ కారిడార్ సూర్య ఆస్పత్రి వద్దకు ఓ సైకో చేరుకున్నాడు. కాసేపు రోడ్డుపక్కన సైలెంట్గా కూర్చున నిందితుడు ఒక్కసారిగా రోడ్డుపైకి దూకేశాడు. పార్క్ చేసి ఉంచిన కార్లను రాళ్లు, కర్రలతో ధ్వంసం చేశాడు. రోడ్డుపై వెళ్తున్న ప్రతి వారిపైనా ఏకంగా కత్తితో దాడి చేశాడు. సైకో దాడిలో పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే పెద్దఎత్తున చేరుకున్న యువకులంతా అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. ఎంతకీ లొంగని సైకో వారికే చుక్కలు చూపించాడు. వెంటపడి మరీ యువకులను కత్తితో రక్తమ్నొచ్చేలా గాయపరిచాడు. ఎట్టకేలకు పట్టుకున్న స్థానికులు సైకోను చితకబాదారు. తాళ్లతో కట్టేసి పిడిగుద్దులు కురిపించాడు. దీంతో నిందితుడు స్పృహతప్పి పడిపోగా.. వెంటనే సమాచారాన్ని పోచారం సీఐ రాజు వర్మకు అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న సీఐ నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పెబ్బేర్ ప్రెస్ క్లబ్‌పై దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్న బొడ్డుపల్లి రాజు (కేతపల్లి)పై చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్, ఎస్పీ, డిపిఆర్ఓకు ఫిర్యాదు చేసిన**
**పెబ్బేర్ ప్రెస్ క్లబ్ సభ్యులు**
**గతంలో ప్రభుత్వ పత్రిక విలేఖరిగా పనిచేసి**
**అక్రమాలకు పాల్పడిన**
**కేతపల్లి రాజుపై ఆధారాలతో ఎస్పీకి**
**అందజేయడం జరిగింది...**
**బొడ్డుపల్లి రాజుపై చర్యలు తీసుకుంటామని**
**హామీ ఇచ్చిన జిల్లా ఎస్పీ, కలెక్టర్**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి22(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా పెబ్బేరు ప్రెస్ క్లబ్ పేరుపై దొంగ రిజిస్ట్రేసన్ చేసిన కొందరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని, మహబూబ్ నగర్ డిస్ట్రిక్ట్ రిజస్ట్రార్ గారితో మాట్లాడి అట్టి దొంగ రిజిస్ట్రేషన్ ను కాన్సల్ చేయించాలని గతంలో ప్రభుత్వ పత్రిక విలేఖరిగా పనిచేసి అక్రమాలకు పాల్పడిన రాజుపై ఆధారాలతో..పెబ్బేరు జర్నలిస్టులు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , డీపీఆర్వో సీతారాములు ని కలిసి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.బొడ్డుపల్లి రాజు(కేతపల్లి)పై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ, కలెక్టర్ హామి ఇచ్చారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ మాట్లాడుతూ.. బొడ్డుపల్లి రాజు(కేతపల్లి) అనే వ్యక్తి తన స్వప్రయోజనాల కోసం ఒక పెబ్బేరు ప్రెస్ క్లబ్ పేరుతొ నకిలీ వాట్సాప్ గ్రూప్ ను తయారు చేసి... ప్రెస్ క్లబ్ పేరుపై వాట్సప్ స్టేట్స్ లు లోగోలు తయారు చేసుకుని, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ గా కూడా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. నిజమైన కమిటీ, ఇతర జర్నలిస్ట్ లను వారి అనుమతి లేకుండా యాడ్ చేసి వారికి మా మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారు. మేము రిజిస్ట్రేషన్ చేసుకోవాలనుకున్న ప్రెస్ క్లబ్ పెబ్బేరు పేరుతో మహబూబ్ నగర్ రిజిస్ట్రేషన్ ఆఫీసు లో మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, మా అనుమతి లేకుండా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశాడు. ప్రెస్ క్లబ్ ఈ విషయమై గురువారం మహబూబ్ నగర్ రిజిస్ట్రేషన్ ఆఫీసులోనూ ఆ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఎలాంటి ప్రధానమైన పత్రికల్లో పని చేయక పోవడంతో తన ఉనికి పడిపోతుందని దురుద్దేశంతో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు తెలియజేయకుండా తన సొంతంగా ప్రెస్ క్లబ్ పెబ్బేరుపై దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలవర్ధన్ తెలిపారు.



మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎం ఆర్

## అడివి అజిలపురం ప్రజల దశాబ్దాల కలకు మోక్షం

**అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు 32 కోట్ల 5 లక్షల రూపాయల నిధులు**
**మంజూర్ చేస్తూ జీవో జారీచేసిన ప్రభుత్వం**

దేవరకద్ర ,మార్చి22(ప్రభాత ఉదయం) దేవరకద్ర మండలం లో ప్రఖ్యాతిగాంచిన కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ కు కూత వేటు దూరంలో ఉన్న అదవి అజిలాపూర్ గ్రామానికి సాగునీరు రాక ఆ ప్రాంతం ఎడారిని తలపిస్తుండడంతో... నాడు ప్రతిపక్ష నాయకుడిగా, ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ ప్రాంత ప్రజల కష్టాలను చూసి, చలించిపోయి...అజిలాపూర్ గ్రామానికి నీళ్ల తీసుకువస్తానని ఎన్నికల్లో హామీ ఇచ్చి, గెలిచిన మరుక్షణం నుండి పట్టువదలని విక్రమార్కుడిలా పనిచేస్తూ, అడివి అజలాపూర్ గ్రామ ప్రజల కష్టాలను ముఖ్యమంత్రి గారు మరియు ఇరిగేషన్ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి అజిలాపూర్ ప్రజల ఎన్నో సంవత్సరాల కల అయినటువంటి అజిలపురం లిఫ్ట్ ఇరిగేషన్ సాధించి నేడు గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా జోవో అందుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి దేవరకద్ర ప్రజల తరుపున ధన్యవాదాలు ఎమ్మెల్యే జియంఆర్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం

**పట్టణ బిజెపి అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్ రెడ్డి**

కొత్తకోట, మార్చి 22(ప్రభాత ఉదయం) ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం చెందిందని కొత్తకోట పట్టణ బిజెపి అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. శనివారం భారతీయ జనతా పార్టీ కొత్తకోట పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం వనపర్తి శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశము లో పట్టణ పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు గురించి, రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టుటకు,ఎన్నికలవేళ చెప్పిన వాగ్దానాలను నెరవేర్చక పోవడం గురించి నిరసన కార్యక్రమాలు చేపట్టుట గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథీ గా ఎద్దుల రాజ వర్ధన్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కొత్తకాపు మాధవరెడ్డి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు, సబి రెడ్డి వెంకట్ రెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు , మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో పోలీస్ ఉన్నతాధికారి మృతి

హైదరాబాద్,మార్చి 22(ప్రభాత ఉదయం) హైదరాబాద్ పోలీసు శాఖలో విషాదం చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ పోలీస్ ఉన్నతాధికారి దుర్మరణం చెందారు. హైదరాబాద్ అవుట్ స్కర్ట్స్ హయత్ నగర్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఉదయం వాకింగ్ కోసం వెళ్లిన ఆయన అనుకోని రీతిలో ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్-విజ యవాడ హైవే లక్ష్మారెడ్డి పాలెం వద్ద ఈ ఘటన జరిగింది. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అడిషనల్ డీసీపీగా విధులు నిర్వహిస్తున్న బాబ్జీ లక్ష్మారెడ్డి పాలెం సమీపంలోని మైత్రీ కుటీర్లో కుటుంబంతో కలిసి ఉంటున్నారు. శనివారం ఉదయం ఆయన నడక కోసం హైదరాబాద్-విజయవాడ హైవే దాటే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో వేగంగా వచ్చిన బస్సు రోడ్డు దాటుతున్న బాబ్జీని ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో ఆయన ఘటనాస్థలిలోనే మృతి చెందారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పాట్‌కు చేరుకున్నారు. ఆయన మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా, బాబ్జీ మృతితో పోలీస్ శాఖలోని ఆయన మిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇటీవలే ఆయనకు అడిషనల్‌గా ప్రమోషన్ రాగా.. ప్రస్తుతం రాచకొండ కమీషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

## ఇద్దరు వ్యాపారులను మోసం చేసిన కేటుగాడు

**అమెరికా డాలర్లు, గోల్డ్‌లతో పరారీ**

హైదరాబాద్,మార్చి 22(ప్రభాత ఉదయం) ఇద్దరు వ్యాపారుల దృష్టి మరల్చిన కేటుగాడు ఏకంగా అర కిలో బంగారం, 18 వేల అమెరికన్ (యూఎస్) డాలర్లు ఎత్తుకెళ్లాడు. ఘటనపై కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నార్సింగి ప్రాంతానికి చెందిన చంద్రశేఖర్ ఆన్‌లైన్‌లో గోల్డ్ బిజినెస్ వ్యాపారం చేస్తుంటారు. నల్లగండ్లకు చెందిన రఫీ మనీ ఎక్స్ఛేంజ్ వ్యాపారం చేస్తుంటారు. అయితే వారిద్దరికీ స్టీఫెన్ అనే పేరుతో ఓ వ్యక్తి శుక్రవారం ఫోన్ చేశాడు. బంగారం, అమెరికన్ డాలర్లు కొంటానని చెప్పాడు. గచ్చిబౌలి సెంట్రో మాల్‌లో కలుద్దామని వారిని అక్కడికి రప్పించాడు. బాధితులను మాల్ లోపల ఓ రూమ్‌కి తీసుకెళ్లాడు కేటుగాడు. అనంతరం వారి నుంచి గోల్డ్ బిస్కట్లు, డాలర్లు తీసుకున్నాడు. వారిద్దరినీ అక్కడే ఉండమని, తాను వెళ్లి ఒక్క నిమిషంలో నగదు తెస్తానని చెప్పాడు. స్టీఫెన్ మాటలు నమ్మిన బాధితులిద్దరూ అక్కడే కూర్చుండిపోయారు. ఎంతకీ రాకపోవడంతో మాల్ మొత్తం వెతికారు. అయినా స్టీఫెన్ జాడ మాత్రం తెలియలేదు. దీంతో మోసపోయామని గుర్తించిన చంద్రశేఖర్, రఫీ.. గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి స్టీఫెన్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అయితే నిందితుడి వివరాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా అతను ఎవరనే విషయాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్టీఫెన్ పాత నేరస్థుడా లేదా కొత్తగా మోసాలు మొదలుపెట్టాడా? అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608